నవ తెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం 18 ఏప్రిల్ 2023

రెవెన్యూ అధికారులకు సహకరించాలి


తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

రెవెన్యూ అధికారులకు ప్రజా ప్రతినిధులు, నాయకులు సహకరించాలని తహసల్దార్ ప్రేమ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రేమ్ కుమార్ ను ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. పజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ బాణాల అమృత రెడ్డి, రామేశ్వర్ పల్లి సర్పంచ్ పోలిరెడ్డి, పెద్దమల్లారెడ్డి ఎంపిటిసి సాయగౌడ్, సిద్ధరామేశ్వర ఆలయ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బాబు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమ ప్రధాన్యం ఇస్తుందని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తెలిపారు. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండులకు ఆయా మతాల వారికి ప్రభుత్వం తరపున కానుకలు, చీరలు పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం.. బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో రంజాన్ పండుగ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ ఎల్లారెడ్డి, జెడ్పిటిసి ఉషా గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్స్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలవరపెడుతున్న కారుమబ్బులు

- కల్లాల వద్ద పేరుకుపోయిన ధాన్యం కుప్పలు
- ఈదురు గాలులు, చిరుజల్లులతో రైతుల్లో ఆందోళన
- ఇంకా ప్రారంభం కాని కొనుగోలు



మబ్బులు కమ్ముకోవడంతో ధాన్యం కుప్పలపై టార్పలిన్ కవర్లు కప్పిన రైతులు.. ధాన్యం ఎండబెడుతున్న రైతులు

నవతెలంగాణ-లింగంపేట్

ఎన్నో ఆశలతో యాసంగిలో వరి సాగుచేసిన రైతులకు ఆది నుంచే కష్టాలు వెంటాడుతున్నాయి. పంట వేసి నుండి మొదలుకొని ఉల్లికోడు మోగి పురుగు అగ్గి తెగుళ్ల దోమపోటు ఇలాంటి తెగుళ్ల సోకడంతో రైతులకు పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. అష్టకష్టాలకోర్చి పంట కోత చేపట్టగా.. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. అయితే గత కొన్ని రోజులుగా వాతావరణ మార్పులతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కారుమబ్బులు కమ్ముకుంటూ ఈదురుగాలుల వర్షం కురుస్తుండ టంతో పంటను కాపాడుకునేందుకు తంటాలు పడుతున్నారు.

జిల్లాలో యాసంగి కోతలు ఊపందుకున్నాయి. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఇప్పటికే పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు అడుగడుగున దర్శనమిస్తున్నాయి. పది రోజులుగా రైతులు ధాన్యం రాశుల వద్దనే పడి కాపులు కాస్తున్నారు. జిల్లా రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యంతో రైతులను కారు మబ్బులు భయపెడుతున్నాయి. ఆకాశమంత కారు మబ్బులు కమ్మేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి ధాన్యాన్ని కాపాడేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు 350 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 30 కొనుగోలు కేంద్రాలే ఏర్పాటు చేయడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. మరోవైపు కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యం తేమ శాతం వచ్చిన రైతుల 15 రోజులుగా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. రాత్రి పగలు అక్కడే పడుకుంటున్నారు. గత నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో రాత్రివేళ ఈదురు గాలులు రావడంతో ఆరబెట్టిన ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పుతున్నారు.

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రారంభించిన దాఖలాలు లేవు. జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాల్సి ఉండగా.. ఇప్పటికీ జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఒక కోటి 45 లక్షల గన్ని బ్యాగులు అవసరం ఉండగా 60 లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచారు. కాగా కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఎలాంటి సౌకర్యాలు కల్పించిన దాఖలు లేవు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మండుటెండలో రైతులు నీడ లేక చెట్లను ఆశ్రయిస్తున్నారు.

ఐదు లక్షల మెట్రిక్ టన్నులకు.. రెండు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలింపు

జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై కేవలం రెండు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు తరలించారు. యాసంగిలో ఐదు లక్షల నుండి ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. 350 కొనుగోలు కేంద్రాలకు 30 కేంద్రాలు ప్రారంభించగా ఇందులో 18 కేంద్రాల నుండి 2,000 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించారు.

15 రోజులు అవుతుంది



పోతరాజు గంగయ్య. భవానిపేట్

పంట కోసి 15 రోజులు అవుతుంది. వడ్లు సెంటర్‌కు తీసుకుపోయిన. పగలు ఎండ దెబ్బ రాత్రి ఇబ్బంది పడుతున్నాం. రాత్రి పగలు వడ్ల దగ్గర ఉంటున్నాం. కాంట ఇప్పటికీ ప్రారంభించలేదు. పనులన్నీ మానుకొని వడ్ల వద్దనే ఉంటున్నాం.

వర్షం వస్తే కష్టాలే



మల్లయ్య. అయ్యపల్లి

ఈ ఏడు పంటలు చేతికి రావడం కష్టంగా ఉంది. రోగాలు పడి సగము చేతికి రాలేవు. కోసిన వడ్లు సెంటర్‌లో పోసినం. వర్షం పడితే తడిసి ముద్ద అయితుంది. కొనుగోలు కేంద్రం వద్ద వసతులు కూడా లేవు. రోజు ఆకాశాన్ని సూసుడైతుంది.

జిల్లా ఆస్పత్రిలో విచారణ

- పేషెంట్‌ను కాళ్లు పట్టుకొన్ని లాక్కెళ్లిన ఘటనపై ఆరా



నవతెలంగాణ-కంఠేశ్వర్

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ బృందం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం విచారణ చేపట్టింది. ఈనెల ఒకటిన ఉదయం 8 గంటలకు ఆసుపత్రిలో బోధన్‌కు చెందిన హన్మాండ్లు అనే పేషెంట్ను కాళ్లు పట్టుకొని లాక్కెళ్లిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విధితమే. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ముగ్గురు సభ్యుల బృందం నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో విచారణ చేపట్టింది. ఈనెల 14న ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కాగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశాలతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు నిజామాబాద్‌కు వచ్చారు. ఘటన జరిగిన తీరు నిజానిజాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జిల్లా ఆసుపత్రి అధికారులు సిబ్బందికి తెలియకుండా రెండు అంతస్తుల్లో రహస్య విచారణ చేపట్టారు. అనంతరం ఆసుపత్రి అధికారులతో విచారణ చేపట్టారు. సంబంధిత నివేదికను డీఎమ్ఈకి సమర్పిస్తామని విచారణ అధికారులు తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ


సంతకాలు చేసిన విలేకరులు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డిలో గత కొన్ని సంవత్సరాల తరబడి ఇండ్ల స్థలాల కోసం విలేకరులు ఎదురుచూస్తున్నారన్నారు. గతంలో కామారెడ్డి లో విలేకరులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు లాకున్నారని, ఇండ్ల స్థలాల విషయంలో కామారెడ్డి జర్నలిస్టులకు పాలకులు అన్యాయం చేశారన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పోరాటం ప్రారంభించామన్నారు. ఇండ్ల స్థలాల కోసం దశల వారి ఉద్యమం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జాతీయ రాష్ట్ర జిల్లా నేతలు కృష్ణ చారి, విజయనంద్, సిద్ధ గౌడ్ బొక్కల వేణు, తిరుపతి, సాయిబాబా, లింగం పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు అభినందనీయం

- టీఎన్జీవోస్‌కు పలువురి అభినందనలు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన టిఎన్జీవో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్(ఎన్టీఆర్ చౌరస్తా) నందు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఇతర ప్రముఖులు అన్నారు. ఈ మేరకు సోమవారం టీఎన్జీవో ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా మైనార్టీ మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నిర్దిష్ట సమయాన మొదట మత పెద్దలకు గౌరవ ముఖ్య అతిథులు టీఎన్జీవో జిల్లా అధ్యక్ష ప్రదర్శన ఖర్జూరం పండు ఇచ్చి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ..

ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే, కులమతాలకు అతీతంగా టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ప్రతిఏటా అన్ని మతాలకు సంబంధించి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ ని ప్రత్యేకించి ముఖ్య అతిథులు ప్రముఖులు అభినందించారు.

బోధన్‌లోని నారాయణ కాలేజీతో మాకు సంబంధం లేదు

- హైదరాబాద్ నారాయణ విద్యాసంస్థల ప్రకటన


మాట్లాడుతున్న ఏజీఎం శివాజీ పటేల్

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని గంజ్ రోడ్డులో నారాయణ విద్యాసంస్థల పేరుతో ఏర్పాటు చేసిన విద్యాసంస్థలకు హైదారాబాద్ నారాయణ విద్యాసంస్థలకు ఎలాంటి సంబంధం లేదని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం శివాజీ పటేల్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోధన్ పట్టణంలో నారాయణ విద్యాసంస్థల పేరుతో తాము ఎలాంటి శాఖ ఏర్పాటు చేయలేదని అన్నారు. కొంతమంది తమ నారాయణ విద్యాసంస్థల పేరుతో బ్రాంచి ఏర్పాటుచేసి విద్యార్థులను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కావున విద్యార్థుల తల్లి దండ్రులు మోసపోవద్దని సూచించారు. తమ నారాయణ విద్యాసంస్థల పేరుతో ఏర్పాటుచేసిన కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో బోధన్ డివిజన్ కోఆర్డినేటర్ పెర్క వెంకటేశ్ ఉన్నారు.

నేడు సాలూరలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-బోధన్

రంజాన్ పండుగను పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సాలూరు మండల కేంద్రంలోని మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూర షకీల్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. కావున సాలూరు మండల అధికారులు, ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆటో డ్రైవర్‌లపై వేధింపులు తగదు

- ఆర్టీసీ, ఎంవీఐ అధికారుల తీరుపై ఆర్మూర్‌లో ఆటో డ్రైవర్ల భారీ ర్యాలీ


ధర్నా చేపట్టిన ఆటో కార్మికులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆటో డ్రైవర్‌లను ఆర్టీసీ, ఎంవీఐ అధికారులు వేధిస్తున్నారని, ఆటోలపై కట్టెలతో కొడుతు అద్దాలు పగులగొడుతూ, ప్రయాణికులను దించేస్తున్నారని ఆటో డ్రైవర్‌లు వాపోయారు. అధికారుల తీరును నిరసిస్తూ ఆర్మూర్ పట్టణంలో ఆటో డ్రైవర్‌లు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. పట్టణంలో సోమవారం జావిద్ భాయ్ మినీ స్టేడియం నుండి ఆటో డివిజన్ కార్యదర్శి అరేపల్లి సాయిలు అధ్వర్యంలో బస్టాండ్ ముందు ఆటోలను రోడ్లపై ఆపి రాస్తా రోకో నిర్వహించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఎంవిఐలకు వ్యతరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆరేపల్లి సాయిలు మాట్లాడుతూ బతుకుదెరువు కోసం ఆటోలు నడుపుకుని జీవిస్తున్న ఆటో డ్రైవర్స్‌ను నిత్యం ఆర్టీసీ డిపో మేనేజర్.. సిబ్బందికి కర్రలు ఇచ్చి బస్టాండ్, మామిడిపల్లి చౌరస్తా, పెర్కిట్ అడ్డాలపై టెంట్లు వేసి వచ్చి పోయే వాహనాలను ఆపుతు దాడులకు దిగుతున్నారని తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది ఆటోలను కర్రలతో కొడుతూ అద్దాలు.. లైట్‌లను పగల గొడుతూ అడ్డువచ్చే ఆటో డ్రైవర్స్ పై దాడులు చేస్తూ ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను దించి బస్ లలో ఎక్కిస్తూ ఆటోలను ఎంవిఐతో సిజ్ చేయిస్తున్నారని దీనితో డ్రైవర్‌లునష్టపోతున్నారని తెలిపారు.

ఆటో డ్రైవర్ అలీం మాట్లాడుతూ పేపర్‌లు సక్రమంగా ఉన్నా... ఏదో కారణాలతో ఫైన్‌లు వేస్తున్నారని, ఫిట్‌నెస్‌కు రూ.730 రూపాయలు ఉండగా.. 2500 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాస్తారోకో చేస్తున్న ఆటో డ్రైవర్‌లను, నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కాగా ఏసీపీని కలవనున్నట్టు ఆటో డ్రైవర్‌లు తెలిపారు.

క్షయ రహిత నిజామాబాద్ జిల్లానే లక్ష్యం



'యస్ వీ కెన్ ఎన్డ్ టీబీ' ప్రదర్శిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన క్షయ వ్యాధిగ్రస్తులను 60 శాతం వరకు నిర్మూలించడం ద్వారా నిజామాబాద్ జిల్లాకి జాతీయ స్థాయిలో బంగారు పతకం వచ్చిందని, భవిష్యత్తులో నిజామాబాద్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చాలని, దానికోసం నిరంతరం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రాజేశం వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవ ర్యాలీ అవగాహన కార్యక్రమాలను స్థానిక నిజామాబాద్ పట్టణంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో సోమవారం నిర్వహించారు. మేయర్ దండు నీతుకిరణ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు .ఈ ర్యాలీ పిఓడిటి ఆఫీసు నుండి ఖలీల్వాడిలోని న్యూ అంబేద్కర్ భవన్ వరకు కొనసాగిన తర్వాత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, తిరుమల నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ఆశా కార్యకర్తలు, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, స్టేట్ టీబి ఆఫీసర్ డాక్టర్ రాజేశం, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ ఘన, రాష్ట్ర సమాచార ప్రచార విభాగం చైర్మన్ జీతేందర్, టెక్నికల్ ఆఫీసర్ వాసు ప్రసాద్ పాల్గొన్నారు.

ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

రైతు లకు గిట్టుబాటు ధర కల్పించా లనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేస్తుందని మాచారెడ్డి ఎంపీపీ నర్సింగ్ రావు అన్నారు. మాచారెడ్డి మండలం సోమార్పేటలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్కువ ధరకు పంటను రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ మాట్లాడారు. రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి విక్రయించాలని తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 నిర్ణయించిందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలా, డిఎస్ఓ పద్మ, మండల వైస్ ఎంపీపీ నరసింహరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పూల్ చంద్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

జనని ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-లింగంపేట్


సమావేశమైన కమిటీ

లింగం పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జనని ఆరోగ్య సమితి కమిటీని ఎంపీపీ గరీబు న్నీసా నయీం, సర్పంచ్ బొల్లు లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు మండల వైద్యాధికా హిమ బిందు తెలిపారు. జనని ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటుచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు సబ్ సెంటర్లలో వసతుల రూపకల్పన, వైద్య సేవలు వాటిపై చర్చించినట్టు తెలిపారు. అదేవిధంగా లింగంపేట్ మండలంలో 7 పల్లె దవఖానాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మోతే, బానాపూర్, భవానిపేట్, మంబోజిపేట్, శెట్టిపల్లి, సంగారెడ్డి, పోతాయిపల్లి పోల్కంపేట్ గ్రామాలలో పల్లె దవఖానాలు ఏర్పాటుచేసి మెరుగైన వైద్య సేవలను అందించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గరీబునిసా నయీమ్ సర్పంచ్ బొల్లు లావణ్య, ఎమ్మార్వో చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టి నివేదికివ్వండి

- డివిజన్ అధికారులకు మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ ఆదేశం
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-నసూరుల్లాబాద్

చేపల చెరువు తవ్వకాలు చేపట్టగా.. మత్స్యశాఖ అధికారులు పట్టించుకో కపోవడం లేదని రైతుల ఆవేదనను 'పెంచమంటారు.. పట్టించుకోరు' శీర్షికతో నవతెలంగాణలో సోమవారం ప్రచురించిన కథనంతో జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వర్ధరెడ్డి స్పందించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని డివిజన్ అధికారులను ఆవేశించారు. ఎంత మంది రైతులు చెరువులు తవ్వుకున్నారో తెలుసుకొని నివేదిక సమర్పించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల పెంపకం చేస్తున్న రైతులకు మత్స్య శాఖ నుంచి అన్ని విధాల సహకారం ఉంటుందన్నారు. జిల్లాలో రైతులు చేపల పెంపకం కోసం చెరువులు తవ్వాలంటే ముందుగా జిల్లా మత్స్య శాఖ కార్యాలయం వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడం వలన మత్స్యశాఖ అధికారులు స్థల పరిశీలన చేసి సలహాలు సూచనలు ఇస్తారని తెలిపారు. ప్రస్తుత తరుణంలో చేపల కొరత ఉన్నందుకు చేపల పెంపకానికి రైతులు ఆసక్తి చూపాలన్నారు. రైతులు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రయివేటు వ్యక్తుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన సూచించారు.

తల్లిని చంపిన తనయుడు

- సేవచేయలేక హతమార్చిన కొడుకు



నవతెలంగాణ-సదాశవనగర్


అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తల్లిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కన్న కొడుకు క్రూరంగా ప్రవర్తించాడు. సేవలు చేయలేక హత్య చేసి పాతిపెట్టారు. ఈ దారుణ ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బాలవ్వ(80) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు చిన్న కొడుకు బాలయ్య సపర్యాలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల13వ తేదీనా గ్రామ శివారులో చిరకొంగుతో బిగించి హత్య చేసి అక్కడే పాతిపెట్టారు. కాగా వృద్ధురాలు కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన ఎంపీటీసీ బీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలయ్యను విచారించగా.. చేసిన నేరం ఒప్పుకున్నాడు. వృద్ధురాలైన తన తల్లికి సపర్యలు చేయలేక హత్య చేసినట్టు తెలిపారు. సి.ఐ. రామన్, ఎస్సై బి.రాజేష్, తహశీల్దార్ ధన్వల్ ఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడే పంచనామ నిర్వహించారు.

చిరుత దాడిలో దుడ్డె మృతి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి బోరు మోటర్ వద్ద కట్టేసిన దుడ్డెపై చిరుత దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. భవానిపేట గ్రామానికి చెందిన పుట్నాల మోహన్ సంబంధించిన వ్యవసాయ బోర్ బావి వద్ద ఆయనకు చెందిన దుడ్డేను రాత్రి కొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చారు. సోమవారం ఉదయం బోరు మోటర్ వద్ద ఉన్న కొట్టం వద్దకు వెళ్లి చూడగా మృతి చెంది ఉండడంతో చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పశువైద్యాధికారి, అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని చిరుత దాడిలో మృతి చెందిందని నిర్ధారించారు. తునికాకు, ఇప్పపువ్వు సేకరణకు వెళ్లే వారు, పశువుల కాపరులు అడవికి వెళ్లాలంటే జంకుతున్నారు.

యువకుడి ఆత్మహత్య


నవీన్ మృతదేహం

నవతెలంగాణ-దోమకొండ

జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన దోమకొండ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. దోమకొండ మండల కేంద్రానికి చెందిన నర్రాగుల నవీన్ (26) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నడు. వివాహం చేసుకునే ఇష్టం లేక ఆదివారం రాత్రి ఇంటి నుండి వెళ్ళాడు. ఉదయం సోమవారం తన వ్యవసాయం బావి వద్ద ఉన్న చెట్టు కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి నర్రాగుల నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపటినట్టు తెలిపారు.

ఏర్గట్ల ఆశ వర్కర్ నవ్యకు సత్కారం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల ఆశ వర్కర్ నవ్యను బెస్ట్ ఆశగా ఎంపిక చేసి జిల్లా వైద్యాధికారులు సత్కరించారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన క్షయ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలకు ఉత్తమ సేవలందించిన ఆశావర్కర్‌ను సత్కారించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ, మండల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు నిలిచినా వసూళ్లపైనే దృష్టి..?



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వాహనాల తనిఖీ తీరుపై పోలీసులపై వాహనదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంటుంది. తాజాగా నగరంలోని దుబ్బా చౌరస్తా నుంచి ఖానాపూర్ వెళ్లే రోడ్డులో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. కాగా అక్కడే రోడ్డుపై కంటెనర్ లారీ నిలిచిపోయి ఉంది. దాని పక్కన రోడ్డుకు అడ్డంగా పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టడంపై స్థానికులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ క్లియర్ చేసి తనిఖీ చేపట్టాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా తమ పని చేస్తుండటంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- మద్దతు ధర పొందాలి : సొసైటీ చైర్మన్లు

నవతెలంగాణ-ఆర్మూర్

నూతన ఆలూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సొసైటీ చైర్మన్ కళ్లెం బోజారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మోతే భోజ కళ చిన్నారెడ్డి, తహసీల్దార్ దత్తాద్రి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కళ్లెం మోహన్ రెడ్డి, గడ్డం సరోజ గంగారెడ్డి, ఎంపీటీసీలు ఉప్పు అనూష శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి మల్లేష్, డైరెక్టర్లు కళ్లెం సాయ రెడ్డి, బార్ల సంతోష్ రెడ్డి, ఇంగు గోవర్ధన్, సింగిడి మల్లు బాయి, అరె రాజేశ్వర్, దూదిగాం ప్రమోద్ వీడీసీ సభ్యులు, సంఘం సీఈఓ మల్లేష్, సిబ్బంది ముత్యం, దేవరాజు, గంగాధర్, రాజు, గంగారాం రైతులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని విండో చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి ప్రారంభించారు. వరి ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోకుండా ఉండడానికి ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఏగ్రేడ్ ధాన్యానికి 2060, బి గ్రేడ్ ధాన్యం కు 2040 రూపాయల మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ధరణి, ఎంపిటిసి రవి, ఎంపీపీ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ భూమన్న, విండో ఉపాధ్యక్షుడు నవీన్, తాసిల్దార్ బావయ్య, ఏఈఓ శ్రీలత, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

నవీపేట్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్, నాగపూర్ సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్, నవీపేట్ సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, వైస్ ఎంపీపీ ఇందూరు హరీష్ అన్నారు. మండల కేంద్రంతో పాటు కోస్లీ, నాగేపూర్, మోకన్ పల్లి లలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ వీర్‌సింగ్, ఎంపీటీసీ రాధా, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మానికేశ్వరరావు, సర్పంచ్ రొడ్డ సుధాకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఉషారాణి, మాజీ ఉప సర్పంచ్ తెడ్డు పోశెట్టి, సూరిబాబు, లోకం నర్సయ్య, డైరెక్టర్లు సౌదా శ్రీనివాస్, గణేష్, రాము, ఏపిఎం భూమేశ్వర్ గౌడ్, కార్యదర్శి మహేష్, సొసైటీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ధర్పల్లి : రైతులు పండిస్తున్న ప్రతి వరిగింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ధర్పల్లి, రామడుగు, హొన్నాజీపేట్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. వరిని తర్రలు లేకుండా మ్యాచర్ వచ్చే విధంగా చూసుకోవాలని అన్నారు. వారంరోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందని చెపారు. కార్యక్రమంలో ధర్పల్లి, హొన్నాజీపేట్, రామడుగు సొసైటీల చైర్మెన్లు చెలిమెల మల్లికార్జున్, మ్యాడారం రాజేందర్ రెడ్డి, ధర్మయ్యగారి రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజ్పాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి, వైస్ చైర్మెన్లు గున్నయ్య, నర్సారెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, బాగవ్వ, గంగారెడ్డి, అరుగుల రాజేశ్వర్, కిషోర్ రెడ్డి, సుభాష్, పోతరాజు, అబ్దుల్ మజీద్, సోమా శేఖర్, శిరసు వెంకటేష్, ప్రతాప్ గౌడ్, సంగీత భాస్కర్, పెండ ప్రమీల, ఏశాల కిషన్, జగన్, శంకర్, రాకేష్, సుభాష్ రెడ్డి, కుర్రోళ్ళ రమేష్, మహేందర్ పుప్పాల, మురళి గౌడ్, భగవంత్ రెడ్డి, గ్రామాభివది కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వరిచివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్లు ఇచ్చి వరి ధాన్యం కొనుగోలు చేయిస్తున్నారని ఉమ్మడి జిల్లాల ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్ అన్నారు. నల్లవెల్లి సహకార సొసైటీ ఆధ్వర్యంలో నల్లవెల్లి, స్టేషన్ తండా, సంస్థాన్ సిర్నాపల్లి, గౌరరం గుట్టకింది తండాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు నోముల విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి, మోహన్ నాయక్, తేలు విజయ్ కుమార్, ఇమ్మడి లక్ష్మి గోపి, మోహన్ నాయక్, వైస్ ఎంపిపి బుసని అంజయ్య, ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్, వైస్ చైర్మన్ రమేష్ డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సొసైటీ సిఈఓ తేజగౌడ్, రాజన్న, గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలం హుస్సేన్ నగర్, రావుట్ల,సిరికొండ, నారాయణ పల్లి, గడ్కోల్ గ్రామాలలో ఐడిసి ఎమ్ఎస్, ఐకెపి, సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను జడ్పిటిసి మన్సింగ్ నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరవోయినా శ్రీనివాస్, సొసైటీ చెర్మెన్ మైలారం గంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దానేం లక్ష్మి తిరుపతి, భుదేవ్వ రాజన్న, తోట రాజన్న, భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోతే దేవేందర్ రెడ్డి, బీ ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భీంగల్: మండలంలోని ముచ్కూర్, భీంగల్, పురాణిపేట్ లలో ప్రాథమిక వ్యదసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌కుమార్, ఏయంసీ చైర్మన్ గుణ్‌వీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు శర్మనాయక్, ముచ్కూర్ సర్పంచ్ జ్యోతి, సొసైటీ కార్యదర్శి అశోక్‌గౌడ్, డైరెక్టర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోటగిరి: మండలంలోని ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పిటిసి శంకర్ పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అశోక్, సర్పంచ్ సాయిబాబా పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథం(ఐకెపి) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు లాంఛనంగా ప్రారంభించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా గన్ని బస్తాలు, లారీలను ఎప్పటికప్పుడు తెప్పిస్తున్నామని ప్రజాప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎంపీటీసీలు షేక్ జావిద్ బాబా, నాయుడు స్రవంతి పోతన్న, మనీషా రెడ్డి, ఐకెపి ఎపిఎం సాయిలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల సమైక్య అధ్యక్షురాలు రాధ పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని బాడ్సి సొసైటీ పరిధిలో సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి ఎంపిపి లతా కన్నిరాంతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు , ఎంపీటీసీ రమేష్, సర్పంచులు ఎంపీటీసీలు, అగ్రికల్చర్ ఆఫీసర్ రవీందర్ రెడి, సహకార సంఘం సీఈవో నర్సయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మండలంలోని బోర్గాం(పి) సొసైటీ పరిధిలోని బోర్గం, తానాకుర్దు గ్రామంలో తహసీల్దార్ శ్రీలతతో కలిసి బోర్గాం విండో చైర్మన్, ఎన్ డి సి సి బ్యాంక్ డైరెక్టర్, క్రిబ్కో డైరెక్టర్, శేఖర్ రెడ్డితో కలిసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈసందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ సొసైటీలోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దరని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బుజెంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో తహసీల్దార్ లతతో కలిసి మోపాల్ సొసైటీ చైర్మన్ ఉమాపతి రావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం దళారీ వ్యవస్థ నుండి రైతులను కాపాడడానికి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సకాలంలో లారీలు వచ్చేటట్టు సంబంధించిన అధికారులతో మాట్లాడతానని తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, మోపాల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, సిర్పూర్ సర్పంచ్ ముత్యం రెడ్డి, సర్పంచ్ క్యాతం రవి, సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ ముత్యన్న, చైర్మన్ సుమన్, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలతో రైతుల ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అన్నారు. మండలంలోని చౌట్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, విండో పరిధిలోని సర్పంచ్‌లు సక్కారం అశోక్, మారు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు ఏశాల నర్సయ్య బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌రూరల్: మాధవ నగర్ పరిధిలోని కేశపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు శ్రీ దాసరి నాగేశ్వరరావు, కేశపూర్ సర్పంచ్ వనిత, ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు పోతా రెడ్డి , సంఘ డైరెక్టర్లు, కార్పొరేటర్ వీరమాచినేని ప్రమోద్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ సీఈఓ వంశీకృష్ణ పాల్గొన్నారు.



ధర్పల్లి: ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభిస్తున్న ఎంపిపీ



ఆర్మూర్ : ఆలూర్‌లో



డిచ్‌పల్లి మండలంలో..



నవీపేట్‌మండలంలో...



మోపాల్ మండలకేంద్రంలో...



కమ్మర్‌పల్లి మండలంలో..



మోపాల్ :బాడ్సిలో..



నిజామాబాద్‌రూరల్‌లో..

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని ఊట్ పల్లి గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ కష్ణ గుప్త భూమిపూజ చేశారు. కార్య క్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డా.సమయ్య, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాసరాజ్, టీ-ఎమ్మార్పీఎస్ నాయకులు విద్యాసాగర్, డప్పు చంద్రయ్య బాలరాజ్ , బీఎస్పీ నాయకులు రాంచందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేష్

నవతెలంగాణ -బోధన్

మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ పట్టణంలో ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బోధన్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు 30శాతం పిఆర్సి బకాయిలు, 7 నెలల ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2021 జూన్‌లో పీఆర్సీ జీవో నెంబర్ 60 ద్వారా 30శాతం పీఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా బోధన్ మున్సిపాలిటీలో 2022 జనవరి మాసం నుంచి మాత్రమే 30శాతం పిఆర్సి అమలు చేశారని అన్నారు. రావాల్సిన 7నెలల పిఆర్సి బకాయి ఉన్నందున తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. కార్మికులకు సబ్బులు, నూనెలు, . సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు. కార్మికుల వేతనాల నుండి కట్ చేస్తున్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వారి ఏకౌంట్లలో జమ చేయడం లేదని, వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు, జాతీయ సెలవులు, పండగ సెలవు దినాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో భూమయ్య, ప్రభాస్, సంజీవ్, పోశెట్టి, శకుంతల, గంగారాం, అబ్బయ్య పోశెట్టి, మరియమ్మ, శంకరమ్మ, లక్ష్మి, పరమేష్, యం. గంగాధర్, పార్వతి, సాయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడున్నా.. ఫస్ట్ ఎయిడ్ కిట్ లేదు

కలెక్టరేట్‌లో స్పృహ తప్పి పడిపోయిన ఉద్యోగిని

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



సొమ్మసిల్లి పడిపోయిన ఉద్యోగి

నూతన సమీకృత జిల్లా కార్యాలయం కాలూర్ శివారు ప్రాంతాల్లో ఉండటంతో అధికారులు, ప్రజలు పనులు నిమిత్తం వెళ్తుంటారు. నూతన సమీకత కార్యాలయ భవనంలో ప్రజలు కూర్చోడానికి, సేదతీరడానికి, సౌకర్యాలు లేకపోవడంతో పాటు కార్యాలయ ప్రాంగణంలో ఎక్కడ పెద్దపెద్ద చెట్లు లేకపోవడం. ఎండాకాలం అయినందున తాగునీరు లేకపోవడంవంటి సమస్యలతోపాటు, అక్కడ ఎవరికైనా అనారోగ్య సమస్య ఏర్పడితే ఫస్ట్ ఎయిడ్ చేయడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు ఏర్పాటు చేయకపోవడంతో వచ్చిన బాధితులకు, ఉద్యోగులకు సమస్యగా మారుతుందని ప్రజావాణి బాధితులు వాపోతున్నారు. గత ఫిబ్రవరి నెలలో కమ్మర్‌పల్లి మండలానికి చెందిన ఒక బాధితుడు కలెక్టరేట్ కార్యాలయానికి రాగా ఆయన మెట్లు దిగుతూ కాలుజారి పడిపోవడంతో తలకు చిన్న గాయం జరిగింది. సోమవారం నూతన సమీకృత కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి స్పృహ తప్పి పడిపోవడంతో ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా ప్రథమ చికిత్స సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు. కలెక్టరేట్ భవనంలోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కూడా ఉంది. కనీసం ఒక ఏఎన్ఎంనైనా అందుబాటులో ఉంచితే ప్రథమ చికిత్స చేసే అవకాశం ఉంటుందని కలెక్టరేట్ కార్యానికి వచ్చే జిల్లా ప్రజలు కోరుతున్నారు.

రంజాన్ తోఫాలు అందజేత



తోఫాలు అందజేస్తున్న ఎంపీటీసీ

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామంలో సోమవారం ఎంపీటీసీ విటల్ రంజాన్ తోఫాలు అందజేశారు ప్రతి ఒక్కరు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ రంజాన్‌తోఫా తో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను మైనార్టీలకు అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లయన్స్ క్లబ్ గ్రీన్ కార్యదర్శి భూసం ప్రతాప్ మృతి

పట్టణంలో విషాదఛాయలు

నవతెలంగాణ-ఆర్మూర్



లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ కార్యదర్శి,, బిజెపి నాయకులు భూసం ప్రతాప్ (45) 63 నంబరు జాతీయ రహదారి మునిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం ఆయన పెద్ద కుమారుడితో కలిసి ఆర్మూర్ నుండి నిజామాబాద్ కు వెళ్తున్నాడు. మార్గ మధ్యలో మునిపల్లి జాతీయ రహదారిపై కారు టైర్లు బ్లాస్టు అయ్యారు. .దీంతో కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారు డోరు పడిపోయి ప్రతాప్ కారు నుండి బయటపడ్డాడు. తీవ్ర గాయాలు కాగా ఆయనను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యం చేసినా పరిస్థితి విషమించి విడిచారు. ఆయన కుమారుడికి సైతం తీవ్ర గాయాలు అయినవి. చనిపోయిన ప్రతాప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరితో కలుపుగోలు ఉండే ఆయన మృతి చెందడంతో పట్టణంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

మైనార్టీ మహిళలకు కానుకలు పంపిణీ



కానుకలు అందజేసుతన్న సర్పంచ్ బట్టు హన్మండ్లు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మైనార్టీ సోదరి సోదరిమణులకు బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ షకిల్ అమీర్ రంజాన్ పండగ సందర్భంగా పంపిన కానుకలను బీఆర్ఎస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మంగళ్ పాడ్ గ్రామంలోగలమజీద్ వద్ద పంపిణీ చేశారు. సర్పంచ్ బట్టు హన్మండ్లు, ఎంపిటిసి అరుగుల వనజ నాగరాజు, బీఆర్ఎస్ ఎడపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మాణిక్యాల సురేష్ గౌడ్, గడ్డం గంగాధర్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు హసేన్ పంపిణీ చేశారు. పార్టీ నాయకులు సమ్మియోద్దీన్, సుంకరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈ అభ్యాస్ అకాడమీ రాష్ట్ర అవార్డ్స్ అందుకున్న విజ్ఞాన్ విద్యార్థులు

అభినందించిన డీఈవో దుర్గాప్రసాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తొమ్మిదవ ఈ అభ్యాస్ అకాడమీ రాష్ట్ర అవార్డ్స్‌ను విజ్ఞాన విద్యార్థులు అందుకున్నారని విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్ జయసింహ గౌడ్ తెలిపారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులను అభినందించారు. ఈ అభ్యాస ఒలంపిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఈ అభ్యస్ అకాడమీ ఫౌండర్ అండ్ సీఈవో డాక్టర్ భువనగిరి ఫణి పవన్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లో రవీంద్ర భారతి కళ నిలయం లో జరిగిన అవార్డ్స్ కార్యక్రమానికి లోక్‌సత్తా పార్టీ అధినేత, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ జయప్రకాశ్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవార్డు అందజేశారు. జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన పవన్ ని ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నగరంలోని విజ్ఞాన్ పాఠశాల కు చెందిన 18 మంది విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్న విద్యార్థులను పాఠశాల ఆవరణలో విద్యాసంస్థల చైర్మన్ జయసింహ, డైరెక్టర్ కవిత జయసింహ, ప్రిన్సిపాల్ జాయ్సన్, అధ్యాపకులు, తల్లిదండ్రులు వారిని అభినందించారు.



అవార్డులు అందుకుంటున్న విజ్ఞాన్ విద్యార్థులు

బోధన్‌లో రౌడీషీటర్ వీరంగం

అడ్డొచ్చిన కానిస్టేబుళ్ల పై దాడి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో ఆదివారంరాత్రి షేక్ అబ్బు అనే రౌడీ షీటర్ తాగిన మత్తులో వీరంగం సష్టించాడు. బోధన్ పాత బస్టాండ్‌లోని ఓ బార్ సమీపంలో జీవనాధారం కోసం బండిపై మిర్చి బజ్జి అమ్ముకుని బతికే రవీందర్ వద్దకు రౌడీ షీటర్ అబ్బు వచ్చి తనకు 500 లేదా వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఎందుకివ్వాలి... నా దగ్గర లేవు... ఇవ్వను అంటు చిరు వ్యాపారి డబ్బులివ్వడానికి నిరాకరించాడు. దాంతో రౌడీ షీటర్ ఆయన్ను నెట్టేసి దాడి చేశాడు. ఈ దాడిలో చిరు వ్యాపారి గాయపడ్డాడు.ఈ సంఘటన చూసిన స్థానికులు 100 నెంబర్ కు డయల్ చేయడంతో కానిస్టేబుల్ బాలాజీ, సంజీవ్ సంఘటన స్థలానికి చేరుకుని వివాదాన్ని అడ్డుకోగా రౌడీషీటర్ కానిస్టేబుల్ సంజీవ్, బాలాజీపై సైతం విచక్షణ రహితంగా దాడి చేయడం ప్రారంభించాడు. కానిస్టేబుల్ సంజీవ్‌ను కిందపడేసి దాడి చేయగా మరో కానిస్టేబుల్ బాలాజీ అడ్డుకున్నాడు. బాలాజీపై సైతం విచక్షణ రహితంగా దాడి చేశాడు. దాంతో తిరగబడిన స్థానికులు రౌడీ షీటర్‌కు దేహశుద్ధి చేశారు. గాయపడిన కానిస్టేబుల్‌ను ఆసుపత్రికి తరలించారు. రౌడీ షీటర్ షేక్ అబ్బుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.



అంబేద్కర్ జయంతి.. అన్నదానం


అన్నదానం చేపదుతున్న గోవింద్

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామ పరిధిలో ఇటుక బట్టి కార్మికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వై గోవిందు ఇటుకబట్టి వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇటుక బట్టి కార్మికులకు బట్టి యజమాని వై గోవిందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై గోవిందు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు.

డబుల్ ఇండ్లు ఇచ్చే వరకూ పోరాటం


మాట్లాడుతున్న అరుణతారా

నవతెలంగాణ-మద్నూర్

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని, మరింత ఉధృతం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు అరుణతారా అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారంతో నాలుగో రోజుకు చేరుకున్నాయి. మద్నూర్ మండలంలోని మద్నూర్, సోనాల , కేలూర్, తదితర గ్రామాలకు చెందిన నిరుపేద ప్రజలు ముఖ్యంగా మహిళలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆందోళనలో పాల్గొన్నారు.

కారు లారీ ఢీకొని ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు


ఢీకొన్న లారీ-కారు

నవతెలంగాణ-జుక్రాన్‌పల్లి

కారు లారీ ఢీకొని ఒక మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలు అయినట్టు జక్రాన్ పల్లి ఎస్సై శ్రీకాంత్ సోమవారం తెలిపారు. మండలంలోన మునిపల్లి జాతీయ రహదారి 63 పై ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న కారు నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న లారీ ఢీకొన్నాయి. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆర్మూర్‌కు చెందిన ప్రతాప్ (45) మృతి చెందాడు. ఆయన కొడుకు పార్థుకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఎంఎస్పి ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

కష్టపడి పండించిన వరి ధాన్యం ఎంఎస్పీ ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు సోమవారం తహసిల్దార్ వీర్ సింగ్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ మాట్లాడుతూ.. తరుగు పేరుతో రైతులను దగా చేస్తున్న సందర్భాలను అరికట్టాలని కోరారు. కొనుగోలు కేంద్రాలవద్ద మౌలిక సదుపాయాలు టెంటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు విక్రయించిన ధాన్యంలో తరుగు తీయకుండా చర్యలు తీసుకోవాలని, రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో కల్లాలను నిర్మించుకోవడానికి నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ నాయకులు రాం సింగ్ నాయక్, నవీన్, సురేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయ సలహాలు అందిస్తాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత


అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి కుంచాల సునీత

నవతెలంగాణ-నందిపేట్

వ్యవసాయపరంగా రైతులకు చట్టపరమైన న్యాయ సలహాలను అందిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఆమె మండల వ్యవసాధికారిని జోస్నా భవానితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో ఎలాంటి సమస్య ఎదురైనా జిల్లా న్యాయసేవదికార సంస్థ సహాయం చేస్తుందన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో నందిపేట్ మండలకేంద్రంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశామని రైతుల సమస్యలు వివిధ దశల్లో పరిష్కరిస్తామన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఇక్కడ నేరుగా వచ్చి పిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్మూర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, సర్పంచ్ సాంబారు వాణి, ఎంపిడివో నాగవర్ధన్, మండల వ్యవసాయాధికారిని జోస్నా భవాని, ఎస్సై శ్రీకాంత్, వ్యవసాయ విస్తీర్ణధికారులు, మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, జిల్లా విజిల్స్ మానిటరింగ్ సభ్యుడు వెల్మల్ రాజన్న, ఉప సర్పంచ్ భరత్, తిరుపతి రైతులు పాల్గొన్నారు.

పపంచ సైకియాట్రిక్ మహాసభలకు డాక్టర్ విశాల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రపంచ సైకియాట్రిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలకు నిజామాబాద్ నకు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకుల హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ విశాల్ మాట్లాడుతూ.. ఇందులో 119 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయని చెప్పారు. ఈ సంవత్సరం ప్రపంచ మహాసభలకు ఇండియా ఆతిథ్యం ఇచ్చిందని, ఈనెల 14 నుండి 17వరకు కలకత్తా పట్టణంలో నిర్వహించారని తెలిపారు. కలకత్తా నగరంలో నిర్వహించిన ప్రపంచ మహాసభలలో యువ వైద్యులకు, వైద్య విద్యార్థులకు వైద్య బోధనలో నూతన విధానాలు నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించాలి అనే అంశంపై వివరించినట్టు చెప్పారు. వైద్య విద్యార్థులు అధునాతన విజ్ఞానాన్ని పెంచుకోవడానికి టెక్నాలజీ దోహదం చేస్తుందని వివరించారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలు చేరవచ్చునని వివరించారు. భారతదేశం నిర్వహిస్తున్న ఫైలెట్ ప్రాజెక్టు అయినటువంటి టెలి మానస్ కాల్ సెంటర్ ప్రోగ్రాం ద్వారా మానసిక వైద్య నిపుణులు టెలిఫోన్ సౌకర్యంతో కౌన్సిలింగ్ నిర్వహించనున్నారని చెప్పారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరవింద బ్రహ్మ హైదరాబాద్ సైకియాట్రిక్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణికాంత్, తెలంగాణ రాష్ట్ర మానసిక వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ మినహాస్ ప్రసంగించారని తెలిపారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని సమస్యల్ని పరిష్కరించాలని సెక్రెటరీ రాజారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థులు గ్రంథాలయంలో చదవడానికి అనేకమంది నిరుద్యోగ అభ్యర్థులు వస్తున్న సందర్భంలో గ్రంథాలయంలోని సమస్యలను పరిష్కరించాలని, సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో నాయకురాలు శిరీష పాల్గొన్నారు.

గ్రామీణ మహిళల ఉపాధికి కృషి

- సబ్సిడీపై కోడి పిల్లల పంపిణీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్/మద్నూర్/జుక్కల్

స్వయం ఉపాధిలో భాగంగా సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేసిన కోడి పిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సోమవారం బీర్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎంపీపీ రఘు ఆధ్వర్యంలో ఎంపికైన 12 మంది లబ్ధిదారులకు 45 కోడి పిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రఘు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నద న్నారు. ఇప్పటికే సబ్సిడీపై గొర్రెలు, పశువులు, ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్న ప్రభు త్వం.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి పొందేందుకు సబ్సిడీపై పెరటికోళ్లను అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఇక కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి మారుతి వైద్య సేవకులు మహబూబ్, సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

మద్నూర్ : మద్నూర్ మండలంలోని రాచూర్ గ్రామానికి మూడు పౌల్ట్రీ యూనిట్లు మంజూరైనట్లు ఒక్కొక్క యూనిట్‌కు 45 కోడి పిల్లల చొప్పున పంపిణీ చేసినట్లు పశు వైద్య డాక్టర్ బండి వార్ విజయకుమార్ సోమవారం తెలిపారు. వెనుకబడిన ప్రాంతమైన రాచూరు గ్రామానికి పౌల్ట్రీ ఫారం ఏర్పాటు కోసం మూడు యూనిట్లు మంజూరైనట్లు డాక్టర్ తెలిపారు. పౌల్ట్రీ ఫార్మ్ నడిపించుకునే వ్యక్తులు కోడి పిల్లల పెరుగుదల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతి బాయి, శంకర్ పటేల్, వీరితోపాటు ఆ గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.


నసురుల్లాబాద్ : బీర్కూర్‌లో కోడి పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ


మద్నూర్ మండలంలో..

75 శాతం రాయితీపై పెరిటి కోళ్ల పంపిణీ

జుక్కల: డెబ్బై ఐదుశాతం రాయితీపైన పెరిటి కోళ్ల యూనిట్లను సోమవారం పంపిణీ చేసినట్టు మండల వెటర్నరి వైద్యుడు పండరినాథ్ తెలిపారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు మాట్లాడుతూ మండలంలోని ఏడుగురు రైతులకు ఒక్కొక్క యూనిట్ పంపిణీ చేస్తామని యూనిట్‌లో 45 కోట్లు ఉంటాయని తెలిపారు. మొత్తం రూపాయలు మూడువేల మూడువందలు కాగా రాయితీ రెండువేల రెండువందల యాభై పోను రైతులు ఒక వేయి యాభై రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సాయాగౌడ్, మాజీ జడ్పీటీసి మాదారావ్ దేశాయి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలుపటేల్, చిన్న ఎడ్గి శివాజీ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రతిష్టాత్మకం


భిక్కనూర్ : ఇసన్నపల్లిలో శిబిరం ప్రారంభం


జుక్కల్ : ఖండేబల్లూర్‌లో సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-నసురుల్లాబాద్/భిక్కనూర్/జుక్కల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకం ప్రవేశపెట్టిందని కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నసురుల్లాబాద్ ఎంపిపి పాల్త్య విఠల్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెర్కా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు ఇస్తారని చెప్పారు. గ్రామస్తులు ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. అవసరం ఉన్నా లేకపోయినా ప్రతి ఆరు మాసాలకు ఒకసారి కంటి పరీక్ష చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ మజీద్, ఎంపీఓ రాము, గ్రామ సర్పంచ్ యశోద మహేందర్, సర్పంచ్ ఫోరం కన్వీనర్ రాము, నాయకులు సాయిరాం, చంద్ర గౌడ్, ప్రతాప్ సింగ్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

భిక్కనూర్:

మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని వైస్ ఎంపీపీ గుడిసె యదగిరి సర్పంచ్ గుడిసె రాములుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హేమీమా, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటివెలుగు సిబ్బందికి సన్మానం

జుక్కల్:

మండలంలోని ఖండేబల్లూర్ గ్రామంలో కంటివెలుగు సిబ్బందిని సర్పంచ్ మహనంద దేశాయి సోమవారం సన్మానించారు. గ్రామంలో ఉండి ప్రజలకు ఉచిత కంటి వెలుగు పరిక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరేశం, బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్ దేశాయి, అంగన్‌వాడిలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

లొంగన్‌లో జీపీ రికార్డుల పరిశీలన


రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీవో

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని లొంగన్ గ్రామపంచాయతీలో సోమవారం ఎంపివో యాదగిరి జీపీ రికార్డులను పరిశీలించారని జేపిఎస్ రాధా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపివో యాదగిరి మాట్లాడుతూ గ్రామంలోని పెండింగ్ పనులను వారంలోగా పూర్తి చేయాని, ఎండలు పెరిగిన కారణంగా నీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు వహించాలని, మురికి కాలువల శుభ్రం చేయాలని సూచించారు. రోడ్ల పైన చెత్త చేదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా జరిమానా వేయాలని, ప్లాస్టిక్ నిషేదించాలని, డంపింగ్ యార్డులను ఉపయోగంలోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగలగిద్దె ఉషారాణీ , జేపిఎస్ , నాయకుడు సదు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-బిచ్కుంద

రైతు సేవా సహకార సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నే రైతులు తమ పంటలను విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ అన్నారు. సోమవారం మండలంలోని ఖత్గాం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ అశోక్ పటేల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ రైతులు పండించిన ఆఖరి ధాన్యం వరకు తాము కొంటామని రైతులు ఎలాంటి దిగులు పడవద్దు అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాలికి ఏ గ్రేడ్ రకం 2060 రూపాయలు, బీ గ్రేడ్ రకం 2040 రూపాయలు ధరకు కొనుగోలు చేస్తామని రైతులు కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు 17 శాతం లోపల తేమ ఉన్న ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. రైతులు విక్రయించిన వరి ధాన్యం డబ్బులు మూడు రోజుల లోపల రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం ఉపాధ్యక్షులు యాదవ్ రావు, డైరెక్టర్లు సంజు, శివరాజ్, గణపతిరెడ్డి, చంద్రకాంత్ పటేల్, మాజీ సర్పంచ్ హనుమాన్లు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, వ్యవసాయ అధికారి పోచయ్య ఏఈవో సౌమ్య, సెక్రెటరీ శ్రావణ్ కుమార్, సచిన్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

22వ రోజుకు రిలే దీక్షలు

- అయినా పట్టని అధికారులు


రిలే దీక్షలో నినాదాలు చేస్తున్న బాధిత రైతులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రభుత్వం తమకు కేటాయించిన భూముల హద్దులు చూపాలని కోరుతూ నెమ్లి రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు సోమవారంతో 22వ రోజుకు చేరుకున్నాయి. ఆందోళనలు చేపట్టి ఇన్ని రోజులవుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. భూములను రెవెన్యూ అధికారులు చూపించే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. గతంలో వ్యవసాయ రుణాలు సైతం పొందామన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించింది పట్టాలు ఇచ్చిన భూమికి సర్వే చేసి హద్దులు చూపాలని బాధితులు కోరారు.

వేరే రాష్ట్రం ధాన్యం రానీయొద్దు

- నాలుగు శాఖల ఆధ్వర్యంలో చెక్‌పోస్టు : తహసీల్దార్


చెక్‌పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు చేపదుతున్న అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ కేంద్రాలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి వరి ధాన్యం అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా పకడ్బందీ నిఘా పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మన రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ సమీపంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. నాలుగు శాఖల ఆధ్వర్యంలో నిఘా చెక్ పోస్టను సోమవారం తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్సై కృష్ణారెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ అధికారి వ్యవసాయ శాఖ అధికారి కలిసి ప్రారంభించారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక నుండి తెలంగాణ రాష్ట్రంలోంచి మద్దతు ధర కోసం అక్కడ పండించిన వరి ధాన్యం ఇక్కడికి రాకుండా ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ చెక్ పోస్ట్ ప్రారంభోత్సవంలో ఆర్ఐ శంకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ


పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో సోమవారం రోజున జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిర్మ బోయి 3000 రూపాయల విలువగల గ్రూప్ 1 గ్రూప్ 2 సంబంధించిన పుస్తకాలను విరాళంగా గ్రంథ పాలకునికి పుల్లూరి రాజలింగం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విరాళంగా గ్రంథాలయానికి అందించడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

12 ఏండ్లలో 34 సార్లు..

- రక్తదాత నల్లగణేశ్‌గుప్తకు సన్మానం


రక్తదాతకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన నల్ల గణేష్ గుప్తా స్థానికంగా రక్తదాతగా పేరు పొందాడు. రక్తదానం చేయడం నిర్జీవం అవుతున్న తరుణంలో ఏకధాటిగా 34 సార్లు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతగా నిలుస్తున్నాడు. అత్యవసరంగా రక్తం అవసరమైన వారికి నేనున్నానంటూ రక్తాన్ని దానం చేస్తున్నారు. 12 సంవత్సరాల నుండి ఇప్పటివరకు 34 సార్లు రక్తదానం చేశారు.

స్థానికంగా రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాల్లోనే కాకుండా అవసరమైన వారికి ఇతర ప్రాంతాలకు వెళ్లి కూడా రక్తాన్ని ఇస్తున్నారు.

పదవ తరగతి పూర్తయిన తర్వాత బతుకుదెరువు కోసం ఆటో డ్రైవర్‌గా జీవితాన్ని ప్రారంభించిన గణేష్ గుప్తా సేవాభావాన్ని అలవర్చుకున్నారు. రక్తం అవసరం అయిన వారు ఫోన్ చేయండి అని మొదటినుండి తన ఫోన్ నెంబర్ను అందుబాటులో ఉంచేవాడు. పలు ఆసుపత్రుల్లో, రక్తదాన సేవా సంస్థలకు తన నంబర్ ఇచ్చి అవసరమైనప్పుడు సంప్రదించాలని కోరేవారు. రక్తదానంతోపాటు ఇతరత సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కరోనా సమయంలో కరోనా సోకిన పలువురు రోగులకు సొంత ఖర్చులతో నిత్యవసర సరుకులు, పాలు, గుడ్లు, పండ్లు అందించి అండగా నిలిచాడు. తన సేవలతో పలువురు ప్రముఖుల అభినందనలు, ప్రశంసా పత్రాలను పొందాడు. సోమవారం స్థానిక ఆర్య వైశ్యులు, స్నేహితులు శాలువాతో ఆయన్ను సన్మానించారు.ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 31వ సారి రక్తదానం చేసిన సందర్భంలో పలువురు ప్రభుత్వ డాక్టర్లు శాలువా కప్పి మెమొంటో తో సన్మానించారు.

సర్వే నెంబర్ 339 అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని పాదయాత్ర

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

339 సర్వేనెంబర్‌లోని అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని గత నెల 20నుండి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నారు. సోమవారం 29వ రోజు సందర్భంగా మల్కాపూర్ నుండి గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలో సీనియర్ బిజెపి నాయకుడు అనారోగ్య సమస్యలు తెలుసుకున్న ఆరేంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సకు వెళ్లగా గుండెకు స్టంట్ వేయడం జరిగిందన్నారు. ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చిన బాధితున్ని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సునీల్ యువసేన నాయకులు ఉన్నారు.



కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఫతేపూర్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి లింబాద్రి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమాన్లు, వైద్యాధికారులు ,ఆశ ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు..



ప్రజావాణికి 73 ఫిర్యాదులు



ఫిర్యాదులను తీసుకుంటున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, డీఆర్డీఓ చందర్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి

నిజామాబాద్ మున్సిపల్ కమిషనరే కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్, బోర్గాం (పి) అల్లూరి సీతారామరాజు కాలనీ వాసులకు తాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ గత 40, 50 సంవత్సరాలుగా 30 కుటుంబాలకు చెందిన వారు బోర్గం(పి) అల్లూరి సీతారామరాజు కాలనీలో నివాసం ఉంటున్నారన్నారు. వీరికి గతంలోనే స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, కలెక్టర్ ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. అధికారులు బోరు తవ్వించి, కరెంటు స్తంభాలు వేస్తే స్థానిక మాజీ ఎంపీటీసీ గుత్ప రఘు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. వెంటనే వీరికి తాగునీరు విద్యుత్, సౌకర్యం కల్పించాలన్నారు. కలెక్టర్, కమిషనర్ స్పందించి తక్షణమే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు అషడర్, బాలరాజు, సాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 20 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. వారితోపాటు 36 మందికి సోమవారం నగరంలోని జిల్లా టిటిఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.

పేదలకు ట్రస్ట్ అండగా ఉంటది : ధన్‌పాల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ సీతారాం నగర్ కాలనీకి చెందిన ఆర్య వైశ్యుడు నిరుపేద అయిన లాబిశెట్టి వేణుగోపాల్‌కు తలలో బ్లడ్ క్లాట్ కావడం వల్ల సరిగా నడవలేకపోతున్నారు. మట్లాడలేకపోతున్నారు. సుమారు నాలుగు లక్షల వరకు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారు. ఈ విషయం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ దృష్టికి వెళ్లడంతో వెంటనే వారిని ఇంటికి పిలిపించుకొని తక్షణసాయంగా 21 వేల రూపాయలు వారి కుమారుడు గంగాసాగర్‌కి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఇలాంటి పేదలకు అండగా ఉండడానికి తమ ధన్పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు రంజాన్ దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న దుస్తులను మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక సభ స్థలిలో ముస్లిం సోదరులకు దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ విక్రమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, అధికార పార్టీ మండల అధ్యక్షులు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కో అప్షన్ సభ్యులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులు, అధికార పార్టీ కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన దుస్తులను అందుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ముస్లింలను కోరారు.

పద్మశ్రీ అవార్డు పట్ల సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్

భారతీయ జనతా మైనార్టీ మోర్చ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ షా రషీద్ అహ్మద్ క్వాద్రికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడంతో ధన్యవాద కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం నిర్వహించారు. సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, బిజెపి మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎండి అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ...కర్ణాటకలోని బీదర్ కు చెందిన 67 ఏళ్ల "షా రషీద్ అహ్మద్ క్వాద్రి" 'బిద్రీ' హస్తకళ నిపుణునికి పద్మశ్రీ అవార్డును అందించిందన్నారు. కర్ణాటక రాష్ట్ర శిల్ప గురు అవార్డును, రాజ్యోత్సవ అవార్డును పొందడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ హస్త కళాకారుల శిక్షణ కార్యక్రమాలకు శిక్షకుడుగా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి 15వేల ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ప్రాజెక్టు రామడుగు గ్రామంలో ముదిరాజు కులానికి చెందిన వ్యక్తి చెట్టుపై నుండి పడి మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను సోమవారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి పరామర్శించి తనవంతు సహాయంగా 15పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి గోపి మాట్లాడుతూ పరిచయం ఉన్న వారు ఆపదలో ఉన్నప్పుడు మానవత దృక్పథంతో ఆ కుటుంబానికి తనవంతుగా ఏదో సహాయం చేయాలనే సదుద్దేశంతో ఆర్థిక సహాయం చేస్తానన్నారు. ఆర్థిక సాయం అందజేయడం పట్ల బాధిత కుటుంబం ఇమ్మడి గోపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సింగంపల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని సింగంపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కొల గంగాధర్ సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నేత్రాలు అతి ముఖ్యమైనవని వాటిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు శిబిరాలు ప్రతి గ్రామంలో ప్రారంభించడం వల్ల పేదవారికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఉచితంగా మందులతో పాటు కంటి అద్దాలు కూడా ఇస్తున్నారని, వారం రోజులపాటు కంటి వెలుగు ప్రోగ్రాం గ్రామంలో ఉంటుందని, ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి పల్లికొండ రమేష్, ఉప సర్పంచ్, వి డి సి పెద్దలు మల్లారెడ్డి, ఆప్తమాలజిస్ట్ ప్రత్యూష రాణి, ఏఎన్ఎం విజయలక్ష్మి, సునంద, గ్రామ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

తతెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా సోమవారం అగ్నిమాపక కేంద్రం, సిబ్బంది సూర్య రెసిడెన్సీ, గంగా టవర్స్ గంగస్థాన్ ఫేస్-2, గూపన్‌పల్లి, నిజామాబాద్‌లో ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి పి. నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో క్షుణ్ణంగా ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు వాటిల్లినప్పుడు ఎలా అప్రమత్తంగా ఉండాలో తెలిపారు. అపార్ట్మెంట్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు లిఫ్ట్ వాడకూడదని, మెట్ల ద్వారానే ప్రయాణించాలని, ఎంత త్వరగా ప్రజలు బయటకు వస్తే అంత మంచిదని అవగాహన కల్పించారు కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయం నుండి సిబ్బంది ప్రశాంత్ రెడ్డి (సీఓపీ), కె. సుమన్ (ఎల్ఎఫ్), సురేష్ (ఎఫ్ఎం), సందీప్ (హెచ్), ప్రశాంత్ గౌడ్ (ఎఫ్ఎం) లతోపాటుసూర్య అపార్ట్మెంట్ అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు, నవీపేట్ మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు, అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :పట్టణంలోని పెర్కిట్ విశాఖ అపార్ట్మెంట్లో సోమవారం అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎం ప్రకాష్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆనాటి ప్రతిపక్షాల మాటే నిజమైంది

- మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ మాటలతో నరేంద్ర మోడీ నిజ స్వరూపం బట్టబయలైంది
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆనాటి ప్రతిపక్షాల మాటే నిజమైందని, మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ మాటలతో నరేంద్ర మోడీ నిజస్వరూపం బట్టబయలు అయిందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ భవన్‌లో పిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పుల్వామా దాడి సమయంలో కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలు అన్ని దేశ సైనికుల పక్షాన నిలబడ్డాయన్నారు. ఆరోజు జరిగిన దాడీ కొంత అనుమానాస్పదంగా ఉందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సాక్షాత్తు బిజెపి కేంద్రమంత్రులు, నాయకులు ప్రతిపక్షాలను దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈరోజు జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ చెప్పిన విషయాలు వింటే కేంద్ర ప్రభుత్వమే దేశద్రోహానికి పాల్పడినట్టు ఉందని అన్నారు.

నిజాలను తెలియకుండా సైనిక అధికారులను, గవర్నర్ సత్యపాల్ మాలిక్ ని బిజెపి ప్రభుత్వం నోరు మూయించిందని ఆరోపించారు. ఆ సమయంలో సైనిక అధికారుల మాటను వినుంటే 40 మంది సైనికులు మరణించే వారు కాదని, ఇది కేవలం బిజెపి రాజకాంక్షతో జరిగిన దాడి మాత్రమే అని, సైనికులపై జరిగిన దాడిని కూడా బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో వాడుకుందని అన్నారు. వెంటనే నరేంద్ర మోడీ పుల్వామా దాడికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి పుల్వామా దాడిని సుమోటోగా విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి మానాల మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేవలం నరేంద్ర మోడీకి ప్రధాని కుర్చీ స్నేహితులకు దోచిపెట్టడమే ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, సేవాదల్ అధ్యక్షుడు సంతోష్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

12రకాల నిత్యావసర సరుకులు అందజేయాలి

నవతెలంగాణ-సిరికొండ

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద , మధ్యతరగతి ప్రజలకు 12 రకాల నిత్యావసర వస్తువులు, 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వాలని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు డివిజన్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ పీ. రమ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాలకు అనేక రాయితీలు కల్పిస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నాయని అన్నారు. పేదలకు అరకొరగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం దొడ్డుగా ముక్కి పోయి ఉండడంతో ప్రజలు తినేటట్లుగా ఉండటం లేదని, ప్రజలకు ఉపయోగ పడేటట్లుగా సన్న బియ్యం నాణ్యమైనవి అందజేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటు, ప్రజలకు ఉపాధి అవకాశాలు సరిగా లేక ఆదాయాలు తగ్గిపోవడంతో కొనుగోలు శక్తి లేక ప్రజలు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ, సంక్షేమ పథకాలకు అమలులో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. సబ్సిడీపై గ్యాస్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యు కార్యదర్శి పుష్పలత, పీవైఎల్ జిల్లా నాయకులు ఎండి అనిస్, అఫ్రోజ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో ఇందిరా పార్క్

నవతెలంగాణ-ఆర్మూర్

టీఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నేడు చేపట్టే చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు సోమవారం పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా బీఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి, విద్యార్థి, యువజన విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆయన అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో విద్యార్థి, యువత భవిష్యత్తు అంధకారంగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం తమ ప్రాణాలను బలి చేసిన విద్యార్థుల స్ఫూర్తికి భిన్నంగా నేరు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలని, చైర్మన్ బోర్డు సభ్యులను తొలగించి నూతన బోర్డు చైర్మన్‌ను ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. జనార్దన్ రెడ్డిని అరెస్టు చేయాలని, పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పనితీరుపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కమిషన్ నివేదిక ప్రకారం టిఎస్పిసిని సమగ్రంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఇచ్చిన నియామకాల నినాదం ప్రకారం ఉద్యోగాల భర్తీకి పూనుకోకపోతే కేసీఆర్‌కు విద్యార్థి, యువత తగిన గుణపాఠం నేర్పుతుందని ఆయన హెచ్చరించారు.

కంటివెలుగును వినియోగించుకోవాలి



కంటిపరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్పపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ తేలు విజయకుమార్, ఉప సర్పంచ్ కంచర్ల నవీన్ గౌడ్, ఎంపీటీసీ కచ్చకాయల అశ్విని శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు శోభ, తాళ్ల అనసూయ, రాజవ్వ, సెక్రెటరీ నగేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తేలు విజయ్ కుమార్, ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్,ఉప సర్పంచ్ నవీన్ గౌడ్ కోరారు. కంటి సమస్యలున్నవారికి చికిత్సలు అందిస్తామని వైద్యాధికారి డాక్టర్ వరలక్ష్మి తెలిపారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రకాష్, ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ అనిల్, ఆరోగ్య కార్యకర్త సంతోషి, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, పుష్ప, రాజమణి, అంగన్వాడీ టీచర్లు పద్మ లత, శ్యామల, స్వప్న, మమత పాల్గొన్నారు

చలివేంద్రం, అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

- కలెక్టర్, అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థంగా చలివేంద్రం, ఉచిత అంబలి వితరణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సోమవారం

టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం, అంబలి వితరణ కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ....ప్రతినిత్యం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే సందర్శకులు, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. టీఎన్జీవోఎస్ ఉద్యోగుల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతున్న టీఎన్జీవో బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, సహా అధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, సలహాదారులు ఆకుల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ నెల 18న టిఎస్ పిఎస్‌సి ఆధ్వర్యంలో చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని జయప్రదం జెసి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నిజాంబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా బీఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి విద్యార్థి, యువజన విద్యరేక విధానాలు అవలంబిస్తుందని ఆయన అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో విద్యార్థి యువత భవిష్యత్తు అంణకారంగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ వెంటనే కొనసాగించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ను డిమాండ్ చేశారు. కమిషన్ నివేదిక ప్రకారం టిఎస్పిసి ని సమగ్రంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గద్దె భూమన్న చైర్మన్ గా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టివియస్. గోపి బాబు కన్వీనర్‌గా మండల బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల బాలల సంరక్షణ కమిటీ మండల బాలల హక్కుల పరిరక్షణకు ఏర్పడిన విభిన్న వ్యవస్థల పనితీరును పర్యవేక్షిచడం ఈ కమిటి ముఖ్య బాధ్యత అన్నారు. బాలల హక్కులపై ప్రజలను చైతన్య పరచడం, బాలల హక్కుల ఉల్లంఘనలపై తగు చర్యలు తీసుకోవడం , పిల్లలకు సంబందించిన విషయాలపై అధ్యయనం చేయడం ఇతర సమస్యలపై చర్యల నిమిత్తం, ప్రభుత్వానికి సిఫారస్సు చెయ్యడం ఈ కమిటి యొక్క బాధ్యతలుగా ఉంటాయని వివరించారు. సమావేశంలో కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ వికార్ పాషా, ఎంపీటీసీ ఎస్కే అహమ్మద్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి ఆరు చెక్కులు, షాదీ ముబారక్ రెండు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు భూమేష్, కే. సాయిలు, నరేష్ పాల్గొన్నారు.

రెంజల్‌లో ఇఫ్తార్‌విందు



విందులో పాల్గొన్న ముస్లింలు

నవతెలంగాణ-రెంజల్

మండలకేంద్రంలోని సామియా గార్డెన్‌లో ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ విందును స్థానిక సర్పంచి వికార్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండలంలోని ముస్లిం సోదరులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి, సాతాపూర్ సర్పంచ్ వికార్ పాషా, ఎంపీటీసీ ఎస్కే అహమ్మద్, రెంజల్ సింగిల్విండో చైర్మన్ మొయినుద్దీన్, మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, జిల్లా నాయకులు రాఘవేందర్, కే. సాయిలు, భూమేష్, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు విజయవంతం



కంటిపరీక్ష శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో బ్రాహ్మణపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం సోమవారంతో విజయవంతంగా ముగిసిందని కంటి వెలుగు ఇన్చార్జి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్ కుమార్ తెలిపారు. నాలుగు రోజులపాటు సుమారు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 150 మందికి కంటి వెలుగు కేంద్రంలోని అద్దాల పంపిణీ చేశారు. మరో వందమందికి ప్రత్యేకంగా కంటి అద్దాల కొరకు రిఫర్(ఆర్డర్), చేసినట్లు కంటి వెలుగు డీఈవో భారతి తెలిపారు. కార్యక్రమంలో ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి పాలనాధికారి రాములు కంటి వెలుగు వైద్యులు సాగర్, ఏఎన్ఎం స్వప్న, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు అంగపట్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



ముస్లింలకు దుస్తులు అందజేస్తున్న విప్, మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం మహిళలకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తోఫా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజిబొద్దీన్ చేతుల మీదుగా సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అమేటి కిష్టయ్య ఫంక్షన్ హాల్ లో 19, 20, 21, 22, 23, 24, 43 వార్డుల ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా బట్టల పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిట్టు వేణుగోపాల్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నా వి సాయి సుధీర్, వైస్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్ర శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వేంకటి, గెరిగంటి లక్ష్మినారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, జూకంటి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హఫీజ్ బెగ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన యశోద నివాసపు గుడిసె దగ్ధమైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రామేశ్వర్ పల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షులు స్వామి బాధిత కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షులు అశోక్, ఎస్ఎంసి చైర్మన్ సుమన్, వీడీసీ డైరెక్టర్, సంఘం సభ్యులు అనిల్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం



విరాళం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బస్వాపూర్ గ్రామానికి చెందిన వినయ్ కుమార్ 11,116 రూపాయలు ఆలయ చైర్మన్ సిద్దరాములుకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వారిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, రాజయ్య పాల్గొన్నారు.

భారత జట్టుకు ఎంపికైన గుండా వినయ్



క్రీడాకారుడిని అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 2,3 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ ఆర్డిటిలో జరిగిన సాఫ్ట్ బాల్ అండర్ -18 (జూనియర్) భారత జట్టు సెలెక్షన్‌లో రాష్ట్రం తరపున సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బోధన్ క్రీడాకారుడు గుండ వినయ్, ఎంపీసీ ప్రథమ సంవత్సరం (డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి గ్రామం) పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి (అండర్ -18) జూనియర్ భారత జట్టుకు ఎంపికన్నట్లుగా నిజామాబాద్ జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం అధ్యక్షులు వి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగా మోహన్ సోమవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారుడు ఈనెల 16 నుండి 21 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని జల్గావ్‌లో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నాడని చెప్పారు. అనంతరం జూన్ 23 ,24 తేదీల్లో జపాన్, కొచ్చి లో జరిగే (అండర్ -18)జూనియర్ బాలుర ఏషియన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారుడుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం అధ్యక్షులు వి. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గుండా వినయ్ భారత జట్టుకు సెలెక్ట్ కావడం ఎంతో సంతోషం కలిగిందని,ఇంకా అనేక అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని కోరారు. సాంఘిక సంక్షేమ గురుకుల స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ రామ్ లక్ష్మణ్, నిజామాబాద్ రీజినల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. నీరజ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ సాఫ్ట్ బాల్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ ఈట్యాల నరేష్ శిక్షణలో భారత జట్టుకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.గుండా వినయ్ ప్రస్తుతం తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాల బోధనలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతు తెలంగాణ సాంఘిక సంక్షేమ సాఫ్ట్ బాల్ అకాడమీ(ఆరమ్మార్) బాలుర కోచ్ ఇట్యాల. నరేష్ ఆధ్వర్యంలో తన శిక్షణను కొనసాగిస్తున్నాడు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బొజ్జ మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నిజామాబాద్ జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, సంయుక్త కార్యదర్శి చిప్పనవీన్, సొప్పరి వినోద్, మిట్టపల్లి గ్రామస్తుడు గుండా అశోక్ బాబు, బోధన్ పిఈటి పవన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ ఇట్యాల నరేష్ పాల్గొన్నారు.

ఉపాధి నిధులపై బీజేపీ అసత్య ప్రచారాలు

- **బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్**



మాట్లాడుతున్న రేగుంట దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల విషయంలో బీజేపీ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇస్తున్న డబ్బులు కేంద్రానివేనని బిజెపి నాయకులు యెండల లక్ష్మీ నారాయణ కమ్మర్ పల్లిలో అసత్య ప్రచారాలు చేసి పోయారని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఉపాధి హామీ పని దినాలు ఎక్కువ కల్పించే రాష్ట్రాలకు ఎక్కువ నిధులు వస్తాయన్నారు. 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ డబ్బుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమకూరుస్తాయని తెలిపారు. కేసీఆర్ కంటే ముందున్న ముఖ్యమంత్రులు ఇప్పుడు రాబడుతున్న ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో మూడవ వంతు నిధులు కూడా ఎందుకు రాబట్టుకోలేక పోయారో బీజేపీ నాయకులు ఆలోచించాలని అన్నారు. తెలంగాణలో నిర్మించిన వైకుంఠదామలు, డంపింగ్ యార్డ్ లు, రైతు భవనాలు, నర్సరీలు, హరితహారం, గ్రామ పంచాయతీ బిల్డింగ్‌లు కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టుతున్నట్లయితే బీజేపీ అధికారం ఉన్న రాష్ట్రాలలో ఇవే కార్యక్రమాలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు కొత్తపల్లి రఘు, లోలపు సుమన్, రేంజర్ల మహేందర్, తీగల హరీష్ రెడ్డి, అవారి గంగారెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజివాడిలో ఇంటింటికీ టీడీపీ



ఎన్‌టీఆర్ విగ్రహానకి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలుగుదేశం ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా సోమవారం కృష్ణాజివాడి గ్రామంలో జండా ఆవిష్కరణ చేపట్టి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముడిగామ మహేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది అని అన్నారు. పెన్షన్లు పేద పిల్లలకు సైకిళ్ల జన్మభూమి కార్యక్రమంలో మొక్కలు నాటడం మరుగుదొడ్ల నిర్మాణం రోడ్ల నిర్మాణం వంటి మంచి మంచి కార్యక్రమాలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ మహిళా విభాగం నాయకురాలు ముదాం స్వప్న, చిరంజీవి ముదిరాజ్ గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, వీర నాగరాజు, కిషన్, లింగప్ప, జైపాల్ రెడ్డి, వికాస్, రాజయ్య, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బిగాల గణేశ్ జన్మదిన వేడుకలు



కేక్ చేసి సంబురాలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల జన్మదిన వేడుకలు బీర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత, తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్ హమాల్ వాడిలోని విటలేశ్వర మందిరం లో పూజలు నిర్వహించారు. రాజా రాజేంద్ర శివాజీ చౌరస్తాలో బీర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు చాంగు భాయి ఖైలాశ్ కొండపాక జ్యోతి రాజేష్ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. గోల్ హనుమాన్ ఆలయ చైర్మన్ శ్రీ నీలగిరి రాజు మరియు జెండా బాలాజీ ఆలయ చైర్మన్ జలిగం గోపాల్ ధర్మకర్తల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంభూ లింగేశ్వర (శంబుని గుడి)చైర్మన్ మల్కాయి మహేందర్ , ధర్మకర్తల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 39వ డివిజన్ కార్పొరేటర్ చెంగు లత - కృష్ణ ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ చౌరస్తా లో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ నీల కంఠేశ్వర ఆలయం లో చైర్మన్ బిళ్ళ మహేష్ ధర్మ కర్తలు ప్రత్యేక పూజలు చేసి అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహించారు. నుడా డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ మాయవార్ సవిత రాజు-మాజీ కార్పొరేటర్ మాయవార్ సాయిరాం ఆధ్వర్యంలో గౌతమ్ నగర లో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు ఎన్ ఎల్ శాస్త్రి ఆధ్వర్యంలో న్యాయవాదులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ ఎస్ పార్టీ 25వ డివిజన్ అధ్యక్షులు చింతకాయల రాజు పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ నాయకులు పుప్పాల రవి ఆధ్వర్యంలో సారంగా పూర్ హనుమాన్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ కనకయ్య పుప్పాల రవి, పులి జైపాల్‌లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. మెప్మా ఆర్.పి లు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఅర్ ఎస్ పార్టీ మహిళ విభాగం నగర అధ్యక్షులు గంగమని ఆధ్వర్యంలో బాలసదన్‌లో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-సదాశవనగర్

మండలంలోని ఉత్నూర్ గ్రామ నుండి యాచారం వరకు బీటీ రోడ్డు పనులను సర్పంచ్ మోహన్ సోమవారం ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ కృషితో సీసీ రోడ్డు మంజూరైనట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేశ్ పాల్గొన్నారు.

బోరు మోటర్ తవ్వకం ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో సర్పంచ్ మట్టె చంద్రకళ మాధవరెడ్డి బోరు మోటర్ తవ్వకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, వేసవిలో నీటి సమస్య తీర్చడానికి ఎంతగానో సహకరిస్తున్న ఎమ్మెల్యే కు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ కమిటీ బాపురెడ్డి, మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్, నాయకులు జనార్దన్ రెడ్డి, సత్యా గౌడ్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.